


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI APTEL 2013/54510 | Postal No: 3-78(D)-2026-2028






Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 282 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 08-10-2026


## ఖర్గే విందుకు అఖిలేశ్ డుమ్మా..

### భవిష్యత్తులో టీ, సమోసాలు తింటూ చర్చిస్తామని వ్యాఖ్య

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఇచ్చిన విందుకు ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ గైర్హాజరు

భవిష్యత్తులో టీ, సమోసాలు తింటూ కూడా కలుస్తామంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

నిరసన ప్రదర్శనలో పాల్గొన్నా, రాహుల్ గాంధీ ధర్నాకు దూరంగా ఉన్న అఖిలేశ్

ఆహ్వానం ఆలస్యంగా అందడమే కారణమంటున్న సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు

యూపీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-ఎస్పీ మధ్య సమన్వయంపై మళ్లీ చర్చ




ఇండియా కూటమి ఐక్యత మరోసారి ప్రశ్నార్థకమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం ఏర్పాటు చేసిన విందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ గైర్హాజరయ్యారు. ఈ పరిణామంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. భవిష్యత్తులో ప్రతిపక్ష నేతల భేటీలు కేవలం భోజనాలకే పరిమితం కావని, టీ తాగుతూ లేదా సమోసాలు తింటూ కూడా చర్చించుకోవచ్చని ఆయన చమత్కరించారు. జన్‌పథ్‌లోని సాగర్ రత్న హోటల్‌లో



# మోదీ సేవలకు ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

మోదీ నాయకత్వంలో భారత్‌కు ప్రపంచ గౌరవం

**దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు**

- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత,


మిగతా 2లో


## కుమార్తె పెళ్లికి సీఎం

### విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

● తమిళనాడు సీఎం విజయ్‌తో ఏపీసీసీ చీఫ్ షర్మిల భేటీ ● భర్త అనిల్ కుమార్‌తో కలిసి సీఎంను కలిసిన షర్మిల ● కుమార్తె అంజలి రెడ్డి వివాహానికి విజయ్‌ను ఆహ్వానించిన దంపతులు ● వివాహ పత్రిక అందించి వేడుకకు రావాల్సిందిగా విజ్ఞప్తి



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు.


మిగతాది 2లో


## ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన..

### పోలీసులు కిందపడేశారన్న ప్రియాంకగాంధీ

● ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీల నిరసన ● రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ● సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ ● రోడ్డుపై పడుకుని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ ● మహిళా పోలీసులు తనను తోసేశారని ప్రియాంక ఆరోపణ




ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు బుధవారం ఢిల్లీలో చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

## డ్రగ్స్‌పై యుద్ధం..

### సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్

- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు




ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల


మిగతాది 2లో


## పోరాటం ఆగదన్న రేవంత్ రెడ్డి.. తనను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులపై అసహనం

● ఢిల్లీలో రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు ● ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి ● రాహుల్‌ను కలిసేందుకు యత్నించిన రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు ● ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ ● ఈసీని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆరోపణ



ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.


మిగతాది 2లో


## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..

**రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!**



- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.


మిగతాది 2లో


### సీఎం చంద్రబాబును కలిసిన ఏపీకి చెందిన

## ఆసియా క్రీడల విజేతలు

**ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి నిలిపారంటూ ముఖ్యమంత్రి అభినందనలు**




అమరావతి, అక్టోబర్ 07 2026 ఆసియా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిపెట్టిన క్రీడాకారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆసియా క్రీడల విజేతలు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సాధించిన పతకాలు, వారి అత్యుత్తమ ప్రదర్శనను సీఎం

## గోదావరి డెల్టా ఆధునీకరణకు సమగ్ర కార్యాచరణ

**శాశ్వత ముంపు సమస్య పరిష్కారానికి లైడార్ సర్వేతో డీపీఆర్**



- కాలువలు, డ్రెయిన్లు, బండ్‌లు, లాకులు, సీ మౌత్‌ల ఆధునీకరణకు ప్రాధాన్యత
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

గోదావరి డెల్టాలో శాశ్వత ముంపు సమస్యకు పరిష్కారం చూపే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందుకోసం రూ.13.4 కోట్ల వ్యయంతో నిర్వహించిన లైడార్ సర్వే ఆధారంగా డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం విజయవాడ లోని ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఐఐఎస్‌సి టెక్నాలజీస్ ప్రతినిధులు పాల్గొన్నారు. గోదావరి డెల్టా ఆధునీకరణలో భాగంగా ఇప్పటికే ఈస్ట్రన్ డెల్టాకు రూ.1,137 కోట్లు, సెంట్రల్ డెల్టాకు రూ.1,268 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. వెస్ట్రన్ డెల్టాకు సంబంధించిన అంచనాలను కూడా త్వరితగతిన సిద్ధం చేసి అందించాలని సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.


మిగతాది 2లో

# డ్రగ్స్‌పై యుద్ధం.. సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్

విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి డెల్టా ఆధునీకరణకు సమగ్ర కార్యాచరణ

డెల్టా ఆధునీకరణలో కాలువలు, డ్రెయిన్లు, బండ్‌ల స్థాయి, డీసిల్టింగ్, లాకులు, షట్టర్లు తదితర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. పూడికతో నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన సీ మౌత్‌ల వద్ద డ్రెడ్జింగ్ పనులకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

గోదావరి దిగువ ప్రాంతాల్లోని ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, నరసాపురం, భీమవరం తదితర ప్రాంతాల్లో, సముద్రంలో కలిసే డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నిమ్మల తెలిపారు.

బ్రిటీష్ కాలంలో నిర్మించిన పాత లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో వాటి మరమ్మతులు చేపట్టడం లేదా అవసరమైన చోట కొత్త నిర్మాణాలు చేపట్టడంపై సమగ్రంగా పరిశీలించాలని మంత్రి నిమ్మల అధికారులను ఆదేశించారు.



లైడార్ సర్వే నిర్వహించిన ఐఐఎస్‌సి టెక్నాలజీస్ ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు, డీపీఆర్‌లు సిద్ధం చేసే సమయంలో స్థానిక సాగు నీటి సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి నిమ్మల సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలు, నీటి ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలు, డ్రెయిన్ల పరిస్థితిపై సాగు నీటి సంఘాలు, ప్రజాప్రతినిధులకు ఉన్న అనుభవాన్ని సాంకేతిక సమాచారంతో సమన్వయం చేసి సమగ్ర డీపీఆర్‌లు రూపొందించాలని మంత్రి తెలిపారు.

డీపీఆర్‌లు పూర్తయిన అనంతరం వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గోదావరి డెల్టా ఆధునీకరణ ద్వారా ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, సాగునీటి పారుదల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు.

# యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..

ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు.

జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఖర్గే విందుకు అఖిలేశ్ డుమ్మా..

వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. భవిష్యత్తులో ప్రతిపక్ష నేతల భేటీలు కేవలం భోజనాలకే పరిమితం కావని, టీ తాగుతూ లేదా సమోసాలు తింటూ కూడా చర్చించుకోవచ్చని ఆయన చమత్కరించారు.

జన్‌పథ్‌లోని సాగర్ రత్న హోటల్‌లో ఖర్గే ఏర్పాటు చేసిన విందుకు ఎందుకు హాజరు కాలేదని మీడియా ప్రశ్నించగా అఖిలేశ్ స్పందించారు. "ఇది ఒక్క భోజనంతో ముగిసేది కాదు. భవిష్యత్తులో టీ తాగుతూ సమావేశమయ్యామని కూడా మీరు వినొచ్చు. మేమంతా కలిసి సమోసాలు కూడా తినొచ్చు. చర్చలు కొనసాగుతూనే ఉంటాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

అంతకుముందు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇండియా కూటమి నిర్వహించిన నిరసన ప్రదర్శనలో అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న నేతల్లో ఆయన కూడా ఉన్నారు. అయితే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగించిన ధర్నాలో మాత్రం ఆయన పాల్గొనకుండా లక్నోకు తిరిగి వెళ్లారు. బుధవారం నాటి విందుకు, ఆ తర్వాత జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన కార్యక్రమానికి కూడా ఆయన, ఇతర ఎస్పీ ఎంపీలు దూరంగా ఉన్నారు.

విందు ఆహ్వానం ఆలస్యంగా అందడం వల్లే అఖిలేశ్ హాజరు కాలేదని సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం నాటి నిరసన కార్యక్రమాల్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయాలపై అసంతృప్తి కూడా ఒక కారణంగా తెలుస్తోంది. కాంగ్రెస్ నేతలు మాత్రం ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటున్నారు. మంగళవారం నాటి ఘటనల తర్వాత చాలామంది ఎస్పీ ఎంపీలు ఢిల్లీ నుంచి వెళ్లిపోయారని పేర్కొన్నారు. అయితే, 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ, కాంగ్రెస్ మధ్య సమన్వయ లోపం ఉందన్న చర్చకు ఈ పరిణామం మరింత బలాన్నిచ్చింది.

# రాష్ట్రాన్ని పచ్చదనంతో సస్యశ్యామలం చేద్దాం

రాష్ట్రాన్ని గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నారని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ శ్రీ నాగబాబు గారు పేర్కొన్నారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే కడియం నర్సరీ రైతులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియపులంకలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టనున్న భారీ స్థాయి మొక్కల పెంపకం, సేకరణ కార్యక్రమాలపై నర్సరీ రైతులతో చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "2026--27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 కోట్ల మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 నుంచి 1,000 నర్సరీల వరకు అవసరమవుతాయి. ప్రభుత్వం కొన్ని నర్సరీలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఇంత భారీ స్థాయిలో మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలంటే కడియంతో పాటు రాష్ట్రంలోని నర్సరీ రైతులందరి భాగస్వామ్యం అత్యంత కీలకం. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపునకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. పట్టణాలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతోపాటు ప్రభుత్వ శాఖల పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నాం. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ భూములు, పట్టణాల్లోని ఓపెన్ స్పేస్‌లను సైతం హరిత ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

లిరైతులకు నష్టం లేకుండా మొక్కల కొనుగోలులి

భారీ స్థాయిలో మొక్కల సేకరణలో భాగంగా నర్సరీ రైతులకు కూడా మేలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. అధిక ధరలు విధించకుండా, అదే సమయంలో నర్సరీ రైతులకు నష్టం కలగకుండా మొక్కలను అందించేందుకు సహకరించాలి. ప్రభుత్వం చేపట్టే హరిత కార్యక్రమాల్లో నర్సరీ రైతులను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం.

లిపచ్చదనంతో సస్యశ్యామలం చేయడమే లక్ష్యంలి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపు మరింత కీలకమైంది. ఏపీ గ్రీన్ నిర్దేశించిన లక్ష్యాలను సమష్టి కృషితో సాధించగలిగితే ఆంధ్రప్రదేశ్‌ను పచ్చదనంతో సస్యశ్యామలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చు"న్నారు. అనంతరం కడియం నర్సరీ రైతులు మాట్లాడుతూ... రాష్ట్ర హరిత కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

లిమహా పుష్కర నగరవనాన్ని సందర్శించిన శ్రీ నాగబాబు గారులి

కడియపులంక పర్యటనకు ముందు శ్రీ నాగబాబు గారు రాజమహేంద్రవరంలోని గోదావరి మహాపుష్కర నగరవనాన్ని సందర్శించారు. నగరవనంలో కలియ తిరిగి అక్కడి పచ్చదనం, మొక్కల పెంపకం, వన సంరక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగరవనంలో రుద్రాక్ష మొక్కలతోపాటు అత్యంత అరుదైన అండమాన్ పడాక్ మొక్కలను స్వయంగా నాటారు.

లిపలు నర్సరీలను పరిశీలించిన శ్రీ నాగబాబు గారులి

కడియపులంకలోని శ్రీ సత్యదేవ నర్సరీతో పాటు పలు నర్సరీలను శ్రీ నాగబాబు గారు పరిశీలించారు. నర్సరీల్లో అందుబాటులో ఉన్న వివిధ రకాల మొక్కలు, వాటి నాణ్యత, ధరలను తెలుసుకున్నారు. నర్సరీల నిర్వాహకులతో మాట్లాడి మొక్కల ఉత్పత్తి, సరఫరా, డిమాండ్, ధరలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల కోరిక మేరకు అరుదైన బ్లాక్ వేప మొక్కను నాటారు. అనంతరం ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసు కలిగిన స్థానిక మొక్కలను పరిశీలించి, వాటి పెరుగుదల, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే మలేషియా గ్రీన్ కొబ్బరి బొండాన్ని రుచి చూశారు. బనానా మ్యాంగో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందితో శ్రీ నాగబాబు గారు కాసేపు ముచ్చటించి, వారి పని, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రీన్ కమిషనర్, సీఈవో శ్రీ బివిఎన్ఎన్ మూర్తి, తూర్పుగోదావరి జిల్లా డిఎఫ్ఓ శ్రీ ప్రభాకరరావు, రీసెర్చ్ డిఎఫ్ఓ శ్రీ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ శ్రీ దావీద్ రాజు తదితరులు పాల్గొన్నారు

## కుమార్తె పెళ్లికి సీఎం విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం విజయ్‌ను నేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే నెల 25న తన కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహం జరగనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని సీఎం విజయ్‌ను సాదరంగా కోరారు. ఈ సమావేశం అనంతరం షర్మిల సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. తమకు సమయం కేటాయించిన సీఎం విజయ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆయన చూపిన ఆప్యాయత, అనురాగం ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాబోయే దంపతులకు సీఎం విజయ్ తన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వైఎస్ షర్మిల వివరించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సీఎం చంద్రబాబును కలిసిన ఏపీకి చెందిన ఆసియా క్రీడల విజేతలు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై మాతృభూమి పేరును నిలబెట్టిన క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయంగా రాణించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో క్రీడాకారులు శ్రీ చరణి, గణేష్ మణిరత్నం, ధీరజ్ బొమ్మదేవర, వెన్నం జ్యోతిసురేఖ ఉన్నారు. మొత్తంగా 3 రకాల క్రీడాంశాల్లో 3 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్యాలతో సహా మొత్తం 8 పతకాలను మన రాష్ట్ర క్రీడాకారులు కైవసం చేసుకున్నారని సీఎం చంద్రబాబుకు శాప్ ఎండీ భరణి వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా ప్రభుత్వం తరఫున పూర్తి ప్రోత్సాహం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## మోదీ సేవలకు ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

## పోరాటం ఆగదన్న రేవంత్ రెడ్డి..

## తనను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులపై అసహనం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో రాహుల్ గాంధీని నిర్బంధించిన అనంతరం, ఆయనను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, వారిని పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసుల తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని వివక్షా పూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఏకంగా ఎన్నికల కమిషన్‌నే పావుగా వాడుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడవని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన..

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా కూటమి ఎంపీలు బుధవారం ఢిల్లీలో చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వద్ద ధర్నాకు వెళుతున్న నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'ఓట్ల చోరీ' జరిగిందని ఆరోపిస్తూ, సీఈసీని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఎంపీలు ఈ నిరసనకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసిన సౌహార్ద విందు అనంతరం ఎంపీలందరూ బస్సుల్లో జంతర్ మంతర్‌కు బయలుదేరారు. అయితే, మార్గమధ్యంలో అశోకా రోడ్డు వద్ద పోలీసులు భారీ భద్రతా వలయంతో బస్సులను నిలువరించారు. దీంతో ఎంపీలు రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ప్రియాంక గాంధీ, మరికొందరు మహిళా ఎంపీలు రోడ్డుపై పడుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. తనను అదుపులోకి తీసుకునే క్రమంలో మహిళా పోలీసులు కిందకు తోసేసి, గాయపరిచారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. రాహుల్ గాంధీని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనంలో తరలించారు. కొందరు ఎంపీలు బస్సుల పైకెక్కి జాతీయ జెండాలు ఊపుతూ నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్, టీఎంసీ, సీపీఎం, సీపీఐ, ఆర్జేడీ, ఐయూఎంఎల్ పార్టీల ఎంపీలు పాల్గొనగా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు గైర్హాజరు కావడం గమనార్హం.

## సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్-కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో-పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తంచేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్-కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



## గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి.



పల్లె వెలుగు డోన్-: 07-10-2026 ఈరోజు 9వ జాతీయ పోషణ మాసం-2026 అంగన్వాడి కేంద్రాల గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి. అవగాహన కల్పించడానికి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ు.జు.రాఘవేంద్ర గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. మరియు క్లస్టర్ ఇంచార్జ్ లోక్నాథ్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కోలుములపల్లిలో వర్మి కంపోస్టు తయారీపై అవగాహన

బేతంచెర్ల, అక్టోబర్ 07 (పల్లెవెలుగు ): బేతంచెర్ల మండలం కోలుములపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం "చెత్త నుండి సంపద" కార్యక్రమంలో భాగంగా వర్మి




కంపోస్టు తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి పర్యటించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో సేకరించే తడి చెత్తను సక్రమంగా వినియోగించుకుని వర్మి కంపోస్టు తయారు చేసే విధానం, దాని ఉపయోగాలు, పంచాయతీలకు ఆదాయం సమకూర్చే అవకాశాలపై ాణాలు, షెడ్ మిత్రలు, క్లాప్ మిత్రలకు వివరించారు. ాభౌజ షెడ్లను సమర్థవంతంగా వినియోగించుకుని తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ వ్యర్థాలను వర్మి కంపోస్టుగా మార్చడం ద్వారా చెత్తను సంపదగా మార్చే విధానాన్ని ప్రతి పంచాయతీలో అమలు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వీణా ఎం.ఫాజుల్ రెహమాన్, డిప్యూటీ వీణా బి.మల్లికార్జున, మండల ాణాలు, షెడ్ మిత్రలు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు

## రువు సమస్యపై రేపు ఆస్పరిలో భారీ ధర్నా

ఆస్పరి 07 అక్టోబర్: (పల్లె వెలుగు)రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన ఆస్పరి మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం మిత్రపక్షాల ఆధ్వర్యంలో రేపు ఆస్పరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. కరువు కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రైతులకు అండగా నిలిచి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆస్పరి మండలంలోని వైఎస్ఆర్ సీపీ అన్ని గ్రామాల రైతులు, వ్యవసాయ కూలీలు, యువత, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలోని మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సొసైటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని రైతుల సమస్యలపై తమ గళాన్ని వినిపించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ధర్నాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి.
--- బసవరాజు ఆస్పరి వైకాపా మండల కన్వీనర్

## బండి ఆత్మకూరులో పోషణ మాసోత్సవం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7: బండి ఆత్మకూరు లోని అంగన్వాడి కేంద్రం 6 లో బుధవారం పోషణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గర్భవతులు బాలింతలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఆహార వైవిధ్యం ,తగిన ప్రోటీన్ ,అంగన్వాడి కేంద్రంలో తాజా వేడి భోజనం ,సమాజ భాగస్వామ్యం, బాధ్యత, పోషణ, బాల్య ప్రేరణ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన తదితర అంశాలపై మహిళలకు వివరించారు. గర్భవతులు, బాలింతలు కూరగాయలు, ఆకుకూరలు గుడ్లు, పాలతోపాటు సీజన్లో లభించే పనులను తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, ఆనందమ్మ ,నాగరాజమ్మ ఏఎన్ఎం పుష్పలత ,ఆశ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వెబ్ ల్యాండ్ సర్వర్ పనిచేయక రైతులు సతమతం



దొర్నిపాడు అక్టోబర్ 8 పల్లె వెలుగు న్యూస్ గత రెండు రోజులుగా మీసేవ సచివాలయం నందు వెబ్ ల్యాండ్ సర్వర్ పనిచేయక రైతులకు అవసరమైన అడంగల్ ఆర్, ఓ ,ఆర్ వంటి ధ్రువపత్రాల కొరకు కార్యాలయం చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తూ సతమతమవుతున్నారు, బ్యాంకులో రుణాలు పొందాలన్న రీ షెడ్యూల్ చేసుకోవాలన్న అడంగల్ =,ా,= తప్పనిసరిఇవి లేకరైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులు ఇబ్బందులు పడకుండా సర్వర్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రైతుల కొడుతున్నారు

# అంతరిక్ష విజ్ఞానాన్ని అధ్యయనం చేసి సృజనాత్మక ఆవిష్కరణలకు విద్యార్థులు బాటలు వేయాలి.

● ప్రయోగాత్మక అభ్యసనం, పరిశోధనా దృక్పథంతో భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి. ● అంతరిక్ష సాంకేతికతతో ప్రజలు, రైతులకు విస్తృత ప్రయోజనాలు. ● జిల్లాలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించుకొని, ప్రయోగాత్మక అభ్యసనం, పరిశోధనా దృక్పథంతో విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'రాకెట్ రివల్యూషన్' థీమ్‌తో అక్టోబరు 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా నంద్యాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఇస్రో ఎంపిక చేసిన ఆరు కార్యక్రమ వేదికల్లో నంద్యాల కూడా చోటు దక్కించుకోవడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు నిశ్శబ్దంగా, నిరంతర కృషితో దేశ అంతరిక్ష రంగంలో విశేష పురోగతిని సాధిస్తూ దేశాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. విద్యార్థులు చదువును తరగతి గదులకే పరిమితం చేయకుండా ప్రయోగాలు, ప్రాక్టికల్స్, పరిశీలన,



అన్వేషణ ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదిగి కమ్యూనికేషన్ వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు (ఏ×), రోబోటిక్స్, అధునాతన రాకెట్ సాంకేతికతలను అభివృద్ధి చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నిరంతర శ్రమను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.
అంతరిక్ష సాంకేతికత సామాన్య ప్రజల జీవన విధానంలోనూ కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల అంచనా, తుఫానులు, వరదలపై ముందస్తు హెచ్చరికలు, కమ్యూనికేషన్ వ్యవస్థలతో పాటు వ్యవసాయ రంగంలో నేల తేమ, పంటల పరిస్థితి, సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందించడంలో అంతరిక్ష సాంకేతికత ఎంతో ఉపయోగపడుతోందన్నారు.
భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు క్రమశిక్షణతో నిరంతరం శ్రమించాలని కలెక్టర్ ఉద్బోధించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.
అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన వివిధ పాఠశాలల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మెమొంటోలను బహూకరించారు.
ఈ కార్యక్రమంలో షార్ ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శంకరన్, ఇస్రో సీనియర్ సైంటిస్ట్ టి. శ్రీనివాసరెడ్డి, సైంటిస్ట్ ఆదిత్య తదితర ఇస్రో శాస్త్రవేత్తలు, ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట: బాండ్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభం

☛రేపటి (అక్టోబర్ 8) నుంచి కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం

☛కర్నూలు, నంద్యాల జిల్లాల బాధితులు హాజరుకావాలని అధికారుల విజ్ఞప్తి

☛ఒరిజినల్ బాండ్లు చూపించి కలర్ జిరాక్స్ సమర్పిస్తే చాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు న్యాయం చేకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల మంత్రుల బృందం నిర్ణయంతో, బాధితుల వద్ద ఉన్న ఒరిజినల్ బాండ్లు, సంబంధిత పత్రాల పరిశీలన, నమోదు ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల బాధితుల కోసం కర్నూలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.
ఈ తనిఖీ ప్రక్రియ అక్టోబర్ 8వ తేదీ నుండి ప్రారంభమై, ప్రభుత్వ సెలవు దినాలు మినహా ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుంది. బాధితులు, వారి చట్టబద్ధ వారసులు మరియు ఏజెంట్లు తగిన ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని అధికారులు కోరారు.
వెంట తీసుకురావాల్సిన పత్రాలు:
డిపాజిటర్ జీవించి ఉంటే:
పరిశీలన కోసం ఒరిజినల్ బాండ్/రశీదు



చూపించాలి. స్వయం సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, స్పష్టమైన ఐఎఫ్ఎస్‌సీ (×ఖీూజ) కోడ్‌తో కూడిన బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటో, మొబైల్ నంబర్ మరియు తెలిస్తే ఏజెంట్ వివరాలు సమర్పించాలి.
డిపాజిటర్ మరణించి, నామినీ ఉంటే:
ఒరిజినల్ బాండ్ (చూపించడానికి), నామినీ సంతకంతో కలర్ జిరాక్స్, డిపాజిటర్ డెత్ సర్టిఫికెట్, నామినీ ఆధార్, పాన్ కార్డు, రేషన్ కార్డు లేదా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నామినీ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, ఫోటో సమర్పించాలి.
డిపాజిటర్, నామినీ ఇద్దరూ మరణిస్తే:
ఒరిజినల్ బాండ్, ఇద్దరి మరణ ధృవీకరణ పత్రాలు, లీగల్ హెయిర్ (వారసత్వ) సర్టిఫికెట్, వారసుడి సంతకంతో కూడిన బాండ్ కలర్ జిరాక్స్, ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకురావాలి.
డిపాజిటర్ రాలేని పక్షంలో:
డిపాజిటర్ అధికారిక లేఖతో పాటు, హాజరయ్యే కుటుంబ సభ్యుడి గుర్తింపు కార్డు, సంబంధాన్ని నిర్ధారించే రేషన్ కార్డు/ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమర్పించాలి.
ఏజెంట్ల ద్వారా సమర్పణ:
ప్రతి బాండ్ కలర్ జిరాక్స్‌తో పాటు బాండ్ నంబర్లు, ఏజెంట్ కోడ్, ఏజెంట్ ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్ మరియు ఫోటో వివరాలు సమర్పించాల్సి ఉంటుంది.
ముఖ్యమైన సూచనలు:
ఒరిజినల్ బాండ్లను కేవలం పరిశీలనకు మాత్రమే చూపించాలి; వాటిని ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేదు. కేవలం సంతకం చేసిన కలర్ జిరాక్స్ కాపీని మాత్రమే అందజేయాలి.
కలర్ జిరాక్స్ కాపీపై బాండ్ నంబరుతో సహా అన్ని వివరాలు స్పష్టంగా ఉండాలి.
సమర్పించిన పత్రాలకు సంబంధించి అధికారుల నుండి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి.
బ్యాంక్ ఖాతాకు మొబైల్ నంబర్ లింక్ అయి ఉండటం తప్పనిసరి.
సంప్రదించవలసిన అధికారులు:
సందేహాలు, సమాచారం కోసం క్రింది అధికారులను సంప్రదించవచ్చు:
ఎన్.ఎస్.ఎం. శ్రీధర్ (×ూా, =ా, కర్నూలు): 9441166600
ఎన్. గిరిబాబు (×ూా, =ా, కర్నూలు): 8639583539 డి. లలిత (×ూా, =ా, కర్నూలు): 7702750778

## సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### రైతు సంఘం మండల కన్వీనర్ అబ్రహం



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్:- ఎల్ నీనో ప్రభావం వల్ల సంజామల మండలంలో పంటలన్నీ పూర్తిగా ఎండిపోయిన వ్యవసాయ అధికారులు తప్పుడు లెక్కలతో చూపించి నంద్యాల జిల్లాలోని 28 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. సంజామల మండలాన్ని మరిచిన అధికారులు ఇప్పటికైనా మండలంలోని రైతులు వేసిన పంట పొలాలను ఏమాత్రం పండుతో ఉన్నాయో చూసి నిర్ధారణ చేసి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని పంటలు ఎండిన పొలాలకు ఎకరాకు 50,000 రూపాయలు ఇచ్చి రబీ సీజన్ కు విత్తనాలు ఎరువులు ఇన్పుట్ సబ్సిడీ కింద ఇవ్వాలని రైతులు పంటల కొరకు బ్యాంకులు తీసుకున్న రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలి కొత్త రుణాలు ఎటువంటి షరతులు లేకుండా రైతులకు కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా సహకార రుణాలు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఇప్పటికైనా సంజామల మండల వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి కరువు మండలంగా ప్రకటించే విధంగా చర్యలు చేపట్టి రైతాంగని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రమేష్ సూరి వీ.మహేష్ చంటి లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో శివజ్యోష్ణ సత్తా..

**● ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం. ● రేస్‌వాక్‌లో ప్రతిభ.. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న, ఆదోని బీసీ బాలికల హాస్టల్ విద్యార్థిని కురువ శివజ్యోష్ణ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటింది. 2026 ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రేస్‌వాక్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. శివజ్యోష్ణ ప్రదర్శించిన ప్రతిభతో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించే స్థాయికి చేరుకోవడం పట్ల కళాశాల అధ్యాపకులు, బీసీ బాలికల హాస్టల్ వార్డెన్, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుతూ ఆదోనికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని వారు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.






శివజ్యోష్ణ సాధించిన విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధించిన కురువ శివజ్యోష్ణకు కళాశాల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ సిబ్బంది, విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు

# ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు?

**☛శిథిలావస్థలో పాఠశాలలు.. మౌలిక వసతులు కరువు.**

**☛చర్చిలో 40 మంది విద్యార్థులకు తరగతులు. ☛ఒక్క ఉపాధ్యాయుడితో ఐదు తరగతుల బోధన.**

**☛ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్.**





ఆదోని (పల్లె వెలుగు):ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్కూల్ బచావో" కార్యక్రమంలో భాగంగా గవిగట్టు, జమ్ములదిన్నె, దిద్ది, చిర్తనకల్లు, సాతునూరు, కొట్టాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. అనేక పాఠశాలల్లో తరగతి గదుల కొరత, వాష్‌రూమ్‌ల సమస్య, పనిచేయని ఆర్ఓ ప్లాంట్లు, సురక్షిత





తాగునీటి కొరత, ఆటస్థలాలు లేకపోవడం, అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల భవనాలు, నాణ్యత లేని మధ్యాహ్న భోజనం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. చర్చిలోనే తరగతులు.. ఒక్క ఉపాధ్యాయుడితో ఐదు తరగతులు

కొట్టాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిస్థితిపై ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం పాఠశాల భవనం కూలిపోయినప్పటికీ ఇప్పటివరకు నూతన భవనం నిర్మించకపోవడంతో సుమారు 40 మంది విద్యార్థులకు చర్చిలోనే తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో 1వ తరగతి నుంచి 5వ



తరగతి వరకు బోధన కొనసాగుతుండటం ప్రభుత్వ విద్యపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సంజయ్ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాల భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యను పరిరక్షించడంతో పాటు విద్యార్థుల విద్యా హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో "స్కూల్ బచావో" ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# చెత్త కాదు.. విలువైన వనరు!

**● ఆదోని డివిజన్‌లో స్వచ్ఛ రథాల ద్వారా డ్రై వేస్ట్ సేకరణకు విశేష స్పందన. ● 9 మండలాల్లో 9 వాహనాలతో ఇంటింటికీ సేకరణ. ● పెద్దకడుబూరులో జిల్లాస్థాయి ఉత్తమ స్వచ్ఛ రథం అవార్డు. ● ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రతకు పెద్దపీట.**

ఆదోని (పల్లె వెలుగు): స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న "స్వచ్ఛ రథం" కార్యక్రమానికి ఆదోని డివిజన్‌లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ పొడి వ్యర్థాలను సేకరించే కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. ఆదోని డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో 9 స్వచ్ఛ రథ వాహనాలు ప్రతిరోజూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి డ్రై వేస్ట్‌ను సేకరిస్తున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ సామగ్రి, పాలిథిన్, పేపర్, పుస్తకాలు, కార్డ్‌బోర్డులు, ఇనుము, స్టీల్, అల్యూమినియం, గాజు సీసాలు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, వైర్లు, బ్యాటరీలు, టైర్లు తదితర 30కుపైగా రకాల పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

వ్యర్థాలకు విలువ.. ప్రజలకు ప్రయోజనం

సేకరించిన డ్రై వేస్ట్‌ను వృథాగా పారవేయకుండా రిసోర్స్ రికవరీ, రీసైక్లింగ్‌తో పాటు అవసరమైన చోట వ్యర్థాల నుంచి విలువ లేదా శక్తిని ఉత్పత్తి చేసే విధంగా వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో గ్రామాల్లో చెత్త సమస్యను తగ్గించడంతో పాటు వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే లక్ష్యంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.



సేకరించిన వ్యర్థాలకు నిర్ణయించిన రేట్ల ప్రకారం విలువ చెల్లించడంతో పాటు, అవసరమైన నిత్యావసర వస్తువులను బార్టర్ విధానంలో అందిస్తున్నందుకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. దీనివల్ల ప్రజల్లో వ్యర్థాలను వేరు చేయడం, రీసైక్లింగ్ చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన మరింత పెరుగుతోందన్నారు.

పెద్దకడుబూరుకు జిల్లాస్థాయి అవార్డు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ అవార్డుల్లో పెద్దకడుబూరు స్వచ్ఛ రథానికి జిల్లాలో ఉత్తమ స్వచ్ఛ రథం అవార్డు లభించడం విశేషమని బాలకృష్ణ రెడ్డి తెలిపారు. ఇది డివిజన్‌లో స్వచ్ఛ రథాల ద్వారా జరుగుతున్న డ్రై వేస్ట్ సేకరణకు లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు.

ప్రతిరోజూ ప్రత్యేక పర్యవేక్షణ

డివిజనల్ అభివృద్ధి కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, స్వచ్ఛ రథాల ద్వారా ప్రతిరోజూ జరుగుతున్న డ్రై వేస్ట్ సేకరణను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. వాహనాల పనితీరు, సేకరించిన వ్యర్థాల వివరాలు తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతి కుటుంబం తడి, పొడి వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేసి, పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథాలకు అందించాలని అధికారులు సూచించారు. "మీ వ్యర్థం -- మా వనరు" అనే స్ఫూర్తితో ప్రజల భాగస్వామ్యంతో ఆదోని డివిజన్‌ను మరింత పరిశుభ్రంగా, పచ్చగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి తెలిపారు.

# బిక్షాటన చేస్తూ వీఆర్ఏల నిరసన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7: గ్రామాలలోని వీధులలో బిక్షాటన చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యల



సాధన కోసం చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమ సమస్యల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వీఆర్ఏలు విచారం వ్యక్తం చేశారు. మండలంలోని 57 మంది గ్రామ రెవెన్యూ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట కూర్చుని బిచ్చం ఎత్తుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు తాము చేస్తున్న సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులతోపాటు గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో విషాదం.. కూలీ మృతి.

**గుండెపోటుతో పనిప్రదేశంలోనే కుప్పకూలిన నాగలుటి పెద్దరాముడు.**

**కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్.**





ఆదోని (పల్లె వెలుగు):ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఓ కూలీ గుండెపోటుతో పనిప్రదేశంలోనే మృతి చెందిన విషాద ఘటన ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగలుటి పెద్దరాముడు (55) గురువారం ఉదయం ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గుండెపోటుతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్దరాముడికి భార్య, కుమార్తె ఉన్నారు. కుమార్తె మానసిక వైకల్యంతో బాధపడుతుండటంతో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న పెద్దరాముడు మృతి చెందడం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఇంటి పెద్దను కోల్పోవడంతో భార్య, కుమార్తె తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో నాగలుటి పెద్దరాముడి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, ఉపాధి హామీ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. లింగన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బి. వీరారెడ్డి కోరారు. బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబానికి అవసరమైన ఇతర ప్రభుత్వ సహాయాన్ని కూడా అందించి, మృతుడి కుటుంబానికి భరోసా కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహిళా టీచర్లను లైంగికంగా వేధించినటువంటి

**-ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి,,**

**-విద్యార్థులను చితకబాదిన మహిళ టీచర్ పై చర్యలు తీసుకోవాలి,**

మంత్రాలయం పల్లె వెలుగు అక్టోబర్ 7 మంత్రాలయం మండల పరిధిలోనే చెట్నపల్లి గ్రామ




మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను లైంగికంగా వేధించినటువంటి ప్రధాన ఉపాధ్యాయుడిని అలాగే ఆయనకు సహకరించినటువంటి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని స్కూల్ ముందు ధర్నా నిర్వహించి మంత్రాలయం ఎంఈఓ 1 నాగభూషణం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ఏవీఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ మరియు ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు రాజు మాట్లాడుతూ పాఠశాలల్లో పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే పైశాచికంగా ఉపాధ్యాయులపై అదేవిధంగా విద్యార్థులను లైంగికంగా వేధించడం దారుణమని మరియు ఉపాధ్యాయులు మధ్య గొడవను కోపాన్ని విద్యార్థులపై చూపించి విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టినటువంటి మహిళ టీచర్ ను సైతం సస్పెండ్ చేసి ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు ఏ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మోహన్ రంగన్న భాష పదితరులు పాల్గొన్నారు

## సంజామల మండలంలో ఘనంగా పోషణ మాసనో త్సవాలు

బనగానపల్లె, అక్టోబర్ 7,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలంలోని గిద్దలూరు అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జి. శాంత ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, తల్లులకు పోషకాలు, చిరుధాన్యాలు మరియు సమతుల ఆహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రోజూవారీ ఆహారంలో పోషకాహారాన్ని తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య లాభాలను, మెరుగైన ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు.



## ఆయుష్ కమిషనర్ ను కలిసిన తిరుమలయ్య



బనగానపల్లె, అక్టోబర్ 7, పల్లెవెలుగు బనగానపల్లె కు చెందిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.తిరుమలయ్య ఆయుష్ కమిషనర్ రోలంకి గోపాలకృష్ణ ను కలిశారు. బుధవారం విజయవాడ లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.తిరుమలయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రమేష్, వివిధ జిల్లాల కమిటీ సభ్యులు ఆయుష్ కమిషనర్ రోలంకి గోపాలకృష్ణ ను కలిశారు. ఈ సందర్భంగా తిరుమలయ్య మాట్లాడుతూ వైసీబీ సర్టిఫికెట్,పిజి ఇన్ యోగ వారికి అవకాశం కల్పిస్తూ గౌరవ వేతనములలో మార్పు తీసుకొని కోరారు.ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ యోగ మాస్టర్ లకు భద్రత భవిష్యత్తు కల్పిస్తూ “2047 వికసిత్ భారత్ ఒ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ “ వరకు సేవలు కొనసాగే విధంగాలి చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి- బిసి ఇందిరా

బనగానపల్లె, అక్టోబర్ 7, పల్లెవెలుగు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1 లక్ష విలువైన 25 టేబుల్ లను బీసీ ఇందిరా రెడ్డి విరాళంగా అందజేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ



ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలన్నారు. , పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, ఉపాధ్యాయులు రాంపుల్లారెడ్డి జానకి రెడ్డి ఇక్బాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన ఉద్యానవనాల అభివృద్ధి

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**- 19 ఉద్యానవనాల అభివృద్ధికి రూ.1.94 కోట్లు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఉద్యానవనాల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. రూ.1.94 కోట్లతో చేపట్టిన 19 ఉద్యానవనాల అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. బుధవారం వీనస్ కాలనీలోని జెండా పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. నిర్దేశిత గడువులోపు, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వెంకటరమణ కాలనీలోని జిటియస్ స్టేషన్, బళ్లారి





చౌరస్తా వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈ గిరిరాజ్, డిఈ కృష్ణలత, టిపిఈ రాంమోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మునిస్వామి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరిన వీఆర్ఏల పోరుబాట

బనగానపల్లె, అక్టోబర్ 7, పల్లెవెలుగు వీఆర్ఏలు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న పోరుబాట 22వ రోజుకు చేరుకుంది. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో 22వ రోజుకు చేరుకున్నాయి. డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలందరికీ ఒకేసారి ఉద్యోగ నియామకాలు కల్పించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు వయోపరిమితితో సంబంధం లేకుండా ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీరా, నాయకులు తలారి బాలుడు,తలారి సుబ్రహ్మణ్యం,కె.హరిబాబు,తలారి శ్రీనివాసులు,తలారి బాలకృష్ణ, శేషు,మహమ్మద్ గౌస్, వీఆర్ఏలు పాల్గొన్నారు.




# దేవరగట్టు బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**అన్ని శాఖల సమన్వయంతో పనులు ఏర్పాట్లు**

**హింసకు తావులేకుండా పటిష్ట బందోబస్తు**

**కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హోళగుంద, హాలహర్వి, ఆలూరు మండలాల అధికారులు, సంబంధిత గ్రామాల పెద్దలతో బన్ని ఉత్సవాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ.. ఆలయ పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో విస్తృతంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటల నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, నీటి ట్యాంకులు, శిథిలావస్థ భవనాలు, చెట్ల వద్ద పటిష్ట బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవానికి వెళ్లే దేవరగట్టు, నెరణికి తాండా, కొత్తపేట ప్రధాన రహదారుల్లోని గుంతలను వెంటనే పూడ్చి తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అత్యవసర వైద్య సేవల కోసం దేవరగట్టులో ప్రత్యేకంగా 30 పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. నిపుణులైన ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రతి అంబులెన్స్‌కు 6–7 స్ట్రెచర్లు కేటాయించి అత్యవసర తరలింపునకు ప్రత్యేక ఎగ్జిట్ రూట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు నిరంతర తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు ఇరుకైన ప్రాంతాల్లోకి వెళ్లగల చిన్న ఫైర్ టెండర్లను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉత్సవాల వేళ డ్రై డేస్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు.

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. గతంలో చీకటిగా ఉండి ప్రమాదాలు జరిగిన ‘బ్లాక్ స్పాట్స్’ ప్రాంతాల్లో అదనపు లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కర్రలకు ఇనుప రింగులు అమర్చి తీసుకువస్తే ముందస్తుగానే గుర్తించి స్వాధీనం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఉత్సవాల్లో దివిటీలు విసిరే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై సీసీ కెమెరాల ఆధారంగా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా, అక్రమ మద్యం రవాణాపై ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా నిఘా పెంచాలన్నారు.

సమావేశం అనంతరం శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, ఆదోని ఆర్డీవో అరుణ దేవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చేందుకే జగన్ నిందారోపణలు!

**● రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ● కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం. ● ఏపీ స్టేట్ కురువ కార్పొరేషన్ చైర్మన్మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతుంటే వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ స్టేట్ కురుబ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొంటున్న ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రస్తుత ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నారని మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమతో పాటు అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు.

రాయలసీమ అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో తగిన ప్రాధాన్యత లభించలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం రాయలసీమను ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో



పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని తొలి దశ నిర్మాణాన్ని 2028 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఉత్తరాంధ్రలోనూ భారీ పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం కంటే రాష్ట్ర ప్రగతికి ప్రతిపక్షాలు సహకరించాలని మాన్వి దేవేంద్రప్ప సూచించారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ రాష్ట్ర నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి అంశాలు న్యాయస్థానాల పరిధిలోకి వస్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించి ముందుకు సాగుతోందని మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు.

# సంజామల మండలాన్ని కరువు ప్రభావిత మండలంగా

# ప్రకటించాలని ప్రభుత్వానికి మంత్రి బీసీ విజ్ఞప్తి

**విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్ ప్రఖర్ జైన్ కు అధికారికంగా లేఖ రాసిన మంత్రి**

బనగానపల్లె, అక్టోబర్ 7, పల్లెవెలుగు

బనగానపల్లె నియోజకవర్గం లోని సంజామల మండలంలో ఖరీఫ్--2026 సీజన్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు, తేమ లోపం, ఎల్‌నినో ప్రభావంతో సంభవించిన పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని కరువు ప్రభావిత మండలంగా ప్రకటించాలని రాష్ట్ర రోడ్లు--భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని మంత్రి కార్యాలయం నుండి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 2వ తేదీన విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్ ప్రఖర్ జైన్ కు అధికారికంగా లేఖ రాసినట్లు తెలిపారు.నంద్యాల జిల్లా ఆర్థిక, గణాంకాల అధికారి నివేదిక ప్రకారం సంజామల మండలంలో ఖరీఫ్ సీజన్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతం సాధారణం కంటే 53.4 శాతం తక్కువగా నమోదైందని మంత్రి లేఖలో పేర్కొన్నారు. నిర్దేశిత డ్రౌట్ అసెస్‌మెంట్‌లోని తప్పనిసరి ట్రిగ్గర్--1కు అవసరమైన డ్రై స్పెల్ ప్రమాణం పూర్తి కాలేదని తెలిపారు.ఆగస్టు 31 నాటికి అందుబాటులో ఉన్న కరువు అంచనా వివరాల ప్రకారం సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే సంజామల మండలంలో వాస్తవ పంటల సాగు గణనీయంగా తగ్గిందని తెలిపారు. సాగు చేసిన పంటలు తేమ లోపం, అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సమర్పించిన క్షేత్రస్థాయి నివేదిక ప్రకారం పంట నష్టం సుమారు 75 శాతంగా అంచనా వేయబడిందని, ఇది తీవ్ర నష్టం కేటగిరీలోకి వస్తుందని మంత్రి వెల్లడించారు. తప్పనిసరి సూచికలు, ప్రభావ సూచికలు, క్షేత్రస్థాయి నివేదికలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని సంజామల మండలాన్ని కరువు ప్రభావిత మండలంగా ప్రకటించాలని మంత్రి బి.సి కోరారు. మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించడం ద్వారా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కరువు నివారణ, ఉపశమన చర్యల కింద సహాయం అందే అవకాశం ఉంటుందన్నారు.



# జగనన్న కాలనీలో నీరు, వీధి దీపాల సమస్యలు.. సదుపాయాలు కల్పించాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిమాండ్

పోరుమామిళ్ల, అక్టోబర్ 7 (పల్లె వెలుగు):వైఎస్సార్




కడప జిల్లా పోరుమామిళ్ల కాల్వకట్ట ప్రాంతంలోని జగనన్న కాలనీని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సందర్శించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సుమారు 70 నుంచి 80 ఇళ్లు మంజూరు కాగా, ప్రస్తుతం 12 కుటుంబాలు మాత్రమే అక్కడ నివాసం ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. కాలనీకి సరఫరా అవుతున్న నీటిని పక్కనే ఉన్న రాజీవ్ నగర్‌కు చెందిన కొందరు వాల్ తిప్పడంతో తమకు నీరు అందడం లేదని స్థానికులు ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అదేవిధంగా కాలనీలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో తేళ్లు, పాములు, ఇతర కీటకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్లే చాలామంది లబ్ధిదారులు కాలనీలోకి వచ్చి నివాసం ఉండలేకపోతున్నారని స్థానికులు తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు కాలనీలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి సహకరించాలని కోరారు. ముఖ్యంగా తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలు సురక్షితంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కాలనీకి నిరంతర నీటి సరఫరా అందించడంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేసి, మిగిలిన అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీ కె. ప్రవీణ్ బాబు, ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీను కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

# ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**● అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు ● మున్సిపల్ యంత్రాంగంతో ఎన్నికల సన్నాహక సమావేశం ● పోలింగ్ కేంద్రాల వారీగా సామాగ్రి సిద్ధం చేసుకోవాలి**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నిర్వహణకు అందరూ సిద్ధంగా ఉండాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు, సిబ్బందికి విధులు కేటాయించామని, సంబంధిత అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా పూర్తి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



షామియానాలు, బారికేడ్లు, భోజన ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలను సమర్థవంతంగా అధిగమించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం పనికిరాదని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, అవగాహనతో, సమర్థతతో పనిచేయాలని సూచించారు. హెల్ప్ డెస్క్, సీసీ కెమెరాల ఏర్పాటు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్‌ఓసీ పత్రాల జారీ వంటి ప్రక్రియలను చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని, పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ మేయర్ అభ్యర్థికి, వైట్ కలర్ బ్యాలెట్ పేపర్ కార్పొరేటర్ అభ్యర్థికి డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఇన్‌చార్జ్ డీసీపీ శబ్నం శాస్త్రీ, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాలుగాప్రకటించకపోతే రైతాంగ ఆగ్రహాన్ని కూటమి ప్రభుత్వం గురికాక తప్పదు

**గోనెగండ్ల,ఎమ్మిగనూరు, నందవరం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి**

**- జి.రంగన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 7




నియోజకవర్గంలోని గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించకుండా నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న భాస్కర్ యాదవ్ సిపిఐ సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి మద్దిలేటి నాయుడు తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని సిపిఐ, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి గోనెగండ్ల మండల కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, భాస్కర్ యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలోని 15 కరువు మండలాల జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోనీ గోనెగండ్ల నందవరం ఎమ్మిగనూరు మండలాలు లేకపోవడం అత్యంత బాధాకరమని నిత్యం ఈ ప్రాంతాలలో వలసలు, కరువు తాండవం చేస్తున్నాయని ఇలాంటి మండలాలను విస్మరించడం కూటమి ప్రభుత్వానికి తగునా అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, పంటలు సాగు చేయడానికి పెట్టుబడులు పెట్టిన వర్షాలు సక్రమంగా కురువక కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినప్పటికీ నియోజకవర్గంలోని మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంలో ప్రభుత్వం సవితి ప్రేమ చూపించిందని వారు పేర్కొన్నారు.

ఈ నియోజకవర్గంలో రైతుల నుండి పంటల ఇన్సూరెన్స్ బీమాను కోట్లాది రూపాయలను బలవంతంగా కట్టించుకోవడం జరిగిందని వారు తెలిపారు.

కరువు మండలాలను శాటిలైట్ ద్వారా కరువును గుర్తిస్తే ఎలా అని క్షేత్రస్థాయికి వెళ్లి కరువు పరిస్థితులను అంచనా వేసి తద్వారా కరువు మండలాలు ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు.

కాబట్టి కూటమి ప్రభుత్వం పునరాలోచించి తక్షణమే గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రతిపాదించిన . కరువు సహాయక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నియోజకవర్గంలో రైతులు నష్టపోయిన పంటలకు తగిన నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ రుణాలపై ఉపశమన చర్యలు చేపట్టాలని, పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు మాలిక్, సిపిఐ నాయకులు బిటి వెంకటేష్, విరుపాక్షి నాయుడు, తిమ్మా గురుడు, వీరేష్,గణేష్, విజయేంద్ర, కాజా, ఇస్మాయిల్, నరసింహులు, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వై యస్ ఆర్ సీపీ అవుకు మండల స్థాయి ఐడి కార్డ్స్ పంపిణీ చేసిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి :

బనగానపల్లె, అక్టోబర్ 7, పల్లెవెలుగు నంద్యాల జిల్లా అవుకు మండల కేంద్రంలోని చల్లా ప్రజా భవన్ నందు బుధవారం మండలస్థాయి సమావేశం నిర్వహించి పలు గ్రామాల వై యస్ ఆర్ సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందజేసిన వై యస్ ఆర్ సీపీ స్టేట్



ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ మెంబర్ మరియు లికర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వైయస్ఆర్ సీపీ కార్యకర్తలందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు అవుకు మండల కమిటీకి సంబందించిన గుర్తింపు కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్డు యొక్క విశిష్టత గురించి వివరిస్తూ రాబోవు కాలంలో పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అలాగే పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట వేస్తారని, కార్యకర్తలకు కేటాయించిన పదవే కాకుండా వారివారి పనితీరును బట్టి పదోన్నతులు ఉంటాయని మరియు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్యకర్తకు 5 లక్షల జీవిత బీమా ఉంటుందని తెలిపారు. అలాగే వైయస్ఆర్ సీపీ పార్టీలో ఈ స్థాయిలో వున్న వ్యక్తులైన పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

**చిన్నారుల ఆరోగ్యం,పోషణపై అవగాహన**

నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 07 మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నందు ఎమ్మిగనూరు ఐసీడీఎస్ సీడీపీఓ సఫర్నిసా బేగం, సూపర్వైజర్



గుణశేఖరమ్మ ఆదేశాల మేరకు అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మిదేవి,జయంతి,లలిత లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు.చిన్నారులకు పౌష్టికాహారం అందించడం,పరిశుభ్రత పాటించడం,ఆరోగ్య సంరక్షణతో పాటు ప్రాథమిక విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం,ఆరోగ్య సేవలు, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలను నిరంతరం అందిస్తున్నామని తెలిపారు.తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుని చిన్నారుల ఆరోగ్యం,విద్యాభివృద్ధికి సహకరించాలని సూచించారు.అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సహాయకులు,తల్లిదండ్రులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

బనగానపల్లె, అక్టోబర్ 7,పల్లెవెలుగు సంజామల పట్టణ ములో రాజ్యాంగ నిర్మాత డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం బుధవారం నాడు మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అంటరానితనం కుల నిర్మూలకై ఎంతో గాను కృషి చేశాడని అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కరణ కర్త అని న్యాయనిపృుడు ఆర్థికవేత అని అన్నారు భారతదేశంలో మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా ఆయన పని చేశాడని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ జానీ, రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, సంజామల మాల మహానాడు మండల నాయకులు సలాది జయరాముడు, మాల మహానాడు మహిళా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి,జిల్లా కార్యదర్శి అంబాపురం వెంకటేశ్వర్లు, బనగానపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శ్రీరాములు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ధర్నా.

ఆదోని పల్లె వెలుగు: న్యాయవాది వై.ఆర్. మల్లికార్జున రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి, దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. న్యాయవాదిపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. న్యాయవాదులపై దాడులను అడ్డుకోవడంతో పాటు, న్యాయవాదులకు రక్షణ కల్పించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు స్పష్టం చేశారు.

# ప్రతికూల ఆలోచనలు వద్దు ప్రగతి శీల ఆలోచనలే ముద్దు



పల్లె వెలుగు:యువతర మా మేలుకో నీఆలోచనలే దేశానికి  వెలుగు బాటలు ప్రగతికి వ ట్టు కొ మ్మ లు న ం ది గ్గా ల సంకెళ్లను తెంచుకో సాధించాలనే సంకల్పం పెంచేయ్ నీఆలోచనే నీ ఆయుధం నీఆత్మవిశ్వాసమే నీ విజయం నీచేతలతో సరికొత్త చరిత్రను సృష్టించి చూపించు ప్రతికూల ఆలోచనలు ప్రగతికి శాపాలు ప్రగతి శీల భావాలే విజయానికి సోపానాలు ఓటములకు లొంగి పోతే లభించదు గమ్యం పోరాడే గుణమే నీఆయుధం కావాలి.యువతలో నిరాశ నిస్పృహలు ఆవహించిన వేళ పట్టుదలే పెట్టుబడి కావాలి ధైర్య సాహసాలు ఊపిరి కావాలి.అభివృద్ధికి అంకితభావం తోడైతే అవరోధాలను అవకాశాలుగా మార్చుకో మార్పు కొరకు ముందుకు సాగిపో సంకల్పం పట్టుదల ఆత్మవిశ్వాసం ఆయుధంగా ముందుకు సాగితే అసాధ్యం కానిది లేదులే.ఈ లోకంలో అభివృద్ధికై వేసే నీఅడుగు రేపటి తరానికి వెలుగు కావాలి.సృజనాత్మకత  నైపుణ్య శబ్దమై గర్జించు ప్రగతి శిఖరాన జెండాను ఎగిరేయాలి.యువత అనుకుంటే మారనిది ఏదీ లేదు.యువత ప్రతిభ  ఆలోచన నవ సమాజానకి పునాది కావాలి కొత్త ఆవిష్కరణలతో అభివృద్ధిని ఆరంభించు సమాజ హితమే శ్వాసగా దేశ ప్రగతియే  ధ్యాసగాముందుకు సాగిపోలే యువతా మేలుకోనీలక్ష్యసాధనలో దూసుకుపోప్రతికూలతలను తుడిచేస్తూప్రగతి బావుటా ఎగరేస్తూప్రతికూల ఆలోచనలు ప్రగతిశీల ఆలోచనలు మనల్ని ముందుకు నడిపించే రెక్కలు సందేహాలు చీకటిని చీల్చుకుంటూ వచ్చే ఆత్మవిశ్వాసమే నిజమైన
వెలుగు అదే నీ ప్రగతికి తొలి అడుగు పరిస్థితులు ఎలా ఉన్నా నీ సంకల్పం మారకూడదు.నువ్వు మారితే సమాజం
మారుతుంది నీ ఆలోచనలు మారితేనే నీభవిష్యత్తు మారుతుంది.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత కాలమిస్ట్ కరీంనగర్.

## శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి -- మంత్రికి, కమిషనర్‌కు వినతి





బేతంచెర్ల పల్లెవెలుగు అక్టోబర్ 7: శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం, ఆర్.ఎస్.రంగాపురం, బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా అభివృద్ధిలో భాగంగా దేవస్థానానికి అవసరమైన వివిధ అభివృద్ధి పనులపై  విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ లను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ వి.ఎల్ల నాగయ్య కలిసి వినతి పత్రం సమర్పించారు.దేవస్థానంలో ఉత్తర రాజగోపురం నిర్మాణం కోసం అవసరమైన మార్గం అభివృద్ధి, ప్రాకార నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాలకు అవసరమైన సహకారం, అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా స్వామివారి పటం, ప్రసాదాలను మంత్రికి, కమిషనర్ కు సమర్పించారు. దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన అంశాలను సానుకూలంగా పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమిషనర్ రామచంద్ర మోహన్ తగిన చర్యలు తీసుకుని సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని దేవస్థానం ప్రతినిధులు తెలిపారు.

## దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల

బనగానపల్లె , అక్టోబర్ 7, పల్లెవెలుగు  పట్టణంలోని  మంగళవారం పేట శ్రీమత్ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల అవగాహన పత్రికను టిడిపి



నియోజకవర్గ నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి ఆవిష్కరించారు.  బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం పేట శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగే దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను  బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, జిల్లా ట్రెజరర్ వంకదార గోపాల్ నాయకులు, హనుమేష్ బండారు ప్రకాష్, నాయకులు పాల్గొన్నారు.

# 1000 కేజీల వర్మీ కంపోస్ట్ తయారీ లక్ష్యం

**పిడిఓల శిక్షణలో డి ఎల్ డి వో అన్వారా  బేగం**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7:





సచివాలయ పరిధిలోని  చెత్త సంపద తయారీ కేంద్రంలో ఈ నెలాఖరుకు 1000 కిలోల వర్మీ కంపోస్టు తయారీకి లక్ష్యంగా పెట్టుకోవాలని ఆత్మకూరు డి ఎల్ డి ఓ అన్వరా బేగం అన్నారు. బుధవారం బండి ఆత్మకూరు చెత్త సంపద తయారీ కేంద్రంలో వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాలకు చెందిన పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, హరిత రాయబారులకు వర్మీ కంపోస్టు తయారీపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్డిఓ అన్వరా బేగం మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి పంచాయతీలో వర్మీ కంపోస్టు తయారుచేసి సిద్ధంగా ఉంచాలని అన్నారు. చెత్త సంపద కేంద్రాలు లేని చోట సిమెంట్ రింగులు ఏర్పాటు చేసుకోవాలని పిడిఓలకు సూచించారు. సిమెంటు రింగులు ఏర్పాటు చేసుకోలేని పక్షంలో దిబ్బగుంతల మాదిరి గుంతలను తవ్వుకొని వర్మీ కంపోస్టు తయారీకి పూనుకోవాలని అన్నారు. గ్రామాలలో తడి చెత్తను సేకరించడంలో హరిత రాయబారులు శ్రద్ధ వహించాలని, ఈ విషయంలో అలసత్వం వహించే రాయబారులపై కార్యదర్శులు దృష్టి సారించాలని డిఎల్డీవో పేర్కొన్నారు. గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం నూతనంగా దసరా ధమాకా కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గత నెల 25 వ తేదీ నుండే ప్రారంభమైందని పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు స్వచ్ఛరథం వచ్చినప్పుడు ప్రజలు 10 కేజీలకు తగ్గకుండా పొడి చెత్తను అందిస్తే, అటువంటి వారికి ప్రత్యేకంగా కూపన్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దసరా పండుగ అనంతరం కూపన్లు అన్నింటిని లక్కీ డ్రా గా తీసి విజేతలకు బహుమతులను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. నిర్దేశించిన ప్రకారం గ్రామాలకు స్వచ్ఛరథం వచ్చినప్పుడు కార్యదర్శులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. మండలంలో స్వచ్ఛరథం వచ్చినప్పుడు ఎంపీడీవో ప్రత్యేకంగా అన్ని గ్రామాలలో పర్యవేక్షణ చేసి దసరా ధమాకా కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.



**జీతాల పెండింగ్ పై డి ఎల్ డి వో అసహనం**

బండి ఆత్మకూరులో హరితరాయబారుల జీతాల చెల్లింపు విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల డి ఎల్ డి ఓ అసహనం వ్యక్తం చేశారు. తమకు పది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని హరిత రాయబారులు డిఎల్డీవోతో మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై డిఎల్డిఓ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తి అయ్యేనాటికే అన్ని బిల్లులకు సంబంధించి క్లియరెన్స్ చేసుకోవాలని అన్నారు. పది నెలల నుండి గ్రామంలో హరిత రాయబారులకు జీతాలు ఎందుకు చెల్లించ లేదు అన్న విషయంపై తాను విచారణ జరుపుతానని పేర్కొన్నారు. పంచాయతీలో ఉన్న నిధులు ఇతర పనులకు ఏమైనా వినియోగించారా? అన్న విషయంపై తాను విచారణ నిర్వహిస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో హరిత రాయ బారులకు ప్రతినెల జీతాలు కచ్చితంగా ఇచ్చి తీరాలని పంచాయతీ కార్యదర్శులను డిఎల్డిఓ అన్వరాబేగం ఆదేశించారు.

# మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి

డోన్ పల్లె వెలుగు–: 07.10.26మరణించిన,



రిటైర్మెంట్ అయిన, దీర్ఘకాలిక వ్యాధులకు గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి
పట్టణ ప్రజలు మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పందుల బెడదకు నివారణ చర్యలు చేపట్టాలి
సిఐటియు డిమాండ్
మున్సిపల్ కమిషనర్ ను  వినతిపత్రం అందజేత
డోన్ మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 2 లక్షల ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలని అలాగే మరణించిన,రిటైర్మెంట్ అయిన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యంశెట్టి,టి.శివరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ కసిరెడ్డి నరేష్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఐటియు చేసిన పోరాట ఫలితంగా కొంతమంది మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని అయితే ప్రభుత్వం మారిన వెంటనే ఆప్కాస్ సైట్ ను బంద్ చేయడంతో అనంతరం మరణించిన ఒక కార్మికుని కుటుంబం ఉద్యోగం పొందలేక పోయిందని సిఐటియు నిరంతర పోరాటం ఈనెల 2న గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మరణించిన రిటైర్మెంట్ అయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలతో విజయవాడలో చేసిన ఒకరోజు ధర్నాతో ఆప్కాసు సైట్ ను పునరుద్ధరించిందని కనుక మిగిలిపోయిన ఆ కార్మికుని కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గతంలో రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని అయితే అప్పట్లో అధికారులు చేసిన తప్పిదాలతో కార్మికులు దాదాపు సంవత్సర కాలం పాటు పనిచేసిన తరువాత ఆప్కాసు లో పేర్లు నమోదు కాలేదన్న కారణంతో అర్ధాంతరంగా ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిందని అదేవిధంగా ఇద్దరు కార్మికులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నారని అదేవిధంగా 30, 40 సంవత్సరాల పాటు పనిచేసి ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు పొందకుండా రిటైర్డ్ అయిన కార్మికులపై ఆధారపడిన వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో దుర్భర జీవితాలు గడుపుతున్నాయని వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని,రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పందుల బెడదకు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలి
పట్టణంలో పందుల బెడద తీవ్రంగా ఉన్నదని ఇటీవల కాలంలో వైరస్ తో రోజూ 10, 15 పందులు చనిపోతుండటంతో అవి చనిపోయిన ప్రాంతంలో గంటల వ్యవధి లోనే వైరస్ వల్ల విపరీతమైన దుర్గంధం వ్యాపించడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి అనారోగ్యాలకు గురి అవుతున్నారని అదే విధంగా వాటిని తొలగించే క్రమంలో మున్సిపల్ కార్మికులు వికారం,వాంతులతో అనారోగ్యాల పాలు అవుతున్నారని కనుక పందుల పెంపకం దారులతో మాట్లాడి తక్షణమే పట్టణ శివారు ప్రాంతాలకు తరలించడానికి చర్యలు చేపట్టాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అదే విధంగా పందుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని చనిపోయిన వాటిని తొలగించే క్రమంలో పట్టణ ప్రజల ఆరోగ్యాల కోసం తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి కార్మికులు పనిచేస్తున్న మాట వాస్తవమని తక్షణమే వారికి మాస్కులు,గ్లౌజులు తదితర పనిముట్లు అందజేస్తామని ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా పందుల పెంపకం దారులతో మాట్లాడి పట్టణ శివారు ప్రాంతాలకు తరలించడానికి చర్యలు చేపడతామని కమిషనర్ గారు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య,కుల్లాయప్ప నాయకులు హైమారావు,మరణించిన,రిటైర్మెంట్ అయిన, దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడుతున్న వారి కుటుంబ సభ్యులు మధు మనోహర్,సురేష్, సునీల్,వెంకటేశ్వర్లు, హరిశివ,మాధవయ్య, చిరంజీవి,శ్రీనివాసులు, ప్రసన్న,మంగమ్మ,సువర్ణ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించిన బుగ్గనపై ఆరోపణలు సరికాదు

**-బుగ్గనపై టీడీపీ ఆరోపణలను ఖండించిన వైసీపీ మైనార్టీ నేతలు**

బేతంచెర్ల, అక్టోబర్ 07 (పల్లెవెలుగు ): బేతంచెర్ల పట్టణంలో షాదీఖానా భూమిపూజ మొదలుకొని నిర్మాణం పూర్తయ్యే వరకు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అందించిన సహకారాన్ని మరచి ఆయనపై టీడీపీ ముస్లిం నాయకులు విమర్శలు చేయడం తగదని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు అన్నారు. ఎబేతంచెర్ల పట్టణ ముస్లిం మైనార్టీల సౌకర్యార్థం నిర్మించిన షాదీఖానా భవనానికి భూమిపూజ నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు మాజీ మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవ చూపారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీం పేర్కొన్నారు.
ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా కేవలం ఆరోపణలు చేయడం టీడీపీ నాయకులకు తగదని విమర్శించారు. ఇతర ప్రాంతాల నుంచి బేతంచెర్లకు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తూ స్థానిక మాజీ మంత్రిపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది కదా, బేతంచెర్లలో మరో షాదీఖానాను నిర్మించి ముస్లింలకు ఉపయోగపడేలా చేయండి, మేము కూడా సంతోషిస్తాము, అంతేగాని పక్కింటి వారి బిడ్డను నా బిడ్డ అనడం టీడీపీ వారికి అలవాటైపోయిందని అన్నారు. డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ జరగలేదని, తెలుసుకుని మాట్లాడాలని అన్నారు.
కార్యక్రమంలో వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ప్లాట్ల దస్తగిరి, అల్తాఫ్, సునీల్, సందాని, సలీం, కాజా, వలి భాష, రియాజ్, ఫిరోజ్, షేక్ హుస్సేన్, అల్లాబకాష్, షమీవుల్లా, బషీర్, ఆర్టీసీ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి

# తావులేకుండా చర్యలు.

**22ఏ, ఇనాం పట్టా, మ్యుటేషన్, సర్వే సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.**
**ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు పునరావృతం కాకుండా, క్షేత్రస్థాయిలోనే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, డీఆర్వో రామునాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, డోన్, ఆత్మకూరు, బనగానపల్లె ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా జాప్యానికి తావులేకుండా స్పష్టమైన, శాశ్వత పరిష్కారం చూపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 22ఏ, డాటెడ్ ల్యాండ్స్, ఇనాం పట్టాలు, మ్యుటేషన్లు, సర్వే సర్టిఫికెట్లు తదితర అంశాల్లో దరఖాస్తుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం పైస్థాయి కార్యాలయాలకు ఫైళ్లు పంపించడంతో పరిష్కరించినట్లు భావించరాదని, ప్రతి దరఖాస్తును లోతుగా పరిశీలించి, తమ పరిధిలో పరిష్కరించగల అంశాలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తుది నిర్ణయం ఉన్నతాధికారుల పరిధిలో ఉన్న సందర్భాల్లో సంబంధిత ఫైళ్లను ఎలాంటి జాప్యం లేకుండా పైస్థాయికి పంపాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన అనంతరం సర్వే సర్టిఫికెట్లు జారీ చేయడంలో జాప్యం లేకుండా తహసీల్దార్లు, మండల సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల సర్వేయర్లు సమర్పించిన సర్వే నివేదికలను తహసీల్దార్లు పరిశీలించి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత తహసీల్దార్లు, మండల సర్వేయర్లు దరఖాస్తుదారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కార స్థితిని తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించిన కేసులపై కూడా ప్రజల సంతృప్తిని నిర్ధారించే విధంగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. జూపాడు బంగ్లా, పాములపాడు, మిడ్తూరు తదితర మండలాల్లో రెవెన్యూ సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. జూపాడు బంగ్లాలో వచ్చిన అధిక సంఖ్యలో దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షించి, ప్రతి దరఖాస్తుకు సంబంధించి స్పష్టమైన స్థితిగతులను నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా, నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎలాంటి అనవసర ప్రభావాలకు లోనుకాకుండా ప్రజలకు న్యాయబద్ధమైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూడా అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని సూచించారు.

**22ఏ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

22ఏకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను తహసీల్దార్లు, ఆర్డీఓలు సమన్వయంతో సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎల్ఏ గడువు పూర్తయ్యే వరకు వేచి ఉండకుండా, సాధ్యమైనంత త్వరగా పరిశీలన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఇనాం పట్టా దరఖాస్తులపై సమీక్ష**

ప్రతి మండలంలోని ఇనాం పట్టా దరఖాస్తుల సంఖ్య, వాటి ప్రస్తుత స్థితిపై తహసీల్దార్లు, వీఆర్వోల నుంచి స్పష్టమైన నివేదికలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో ఇనాం పట్టా, 22ఏ వంటి సాధారణంగా పరిష్కరించగల అంశాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**క్యాస్ట్ సర్టిఫికెట్లు, నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీపై స్పష్టమైన ఆదేశాలు**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అవసరమైన క్యాస్ట్ సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారం సత్వరమే జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే శాశ్వత ధ్రువీకరణ పత్రం ఉన్న వారికి సంబంధిత వివరాల ఆధారంగా ప్రక్రియను సులభతరం చేయాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను వెంటనే పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. నో డ్యూస్ సర్టిఫికెట్లకు సంబంధించి అవసరమైన పన్ను వివరాలు ఆన్‌లైన్‌లో ప్రతిబింబించేలా వీఆర్వోలు, తహసీల్దార్లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.






**పెండింగ్ ఫైళ్లపై ప్రతిరోజూ పర్యవేక్షణ**

పెండింగ్ దరఖాస్తులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రతి ఫైల్ ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉందో గుర్తించి వెంటనే తదుపరి స్థాయికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన రెవెన్యూ సేవలు అందించడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, తహసీల్దార్లకు కేటాయించిన రెవెన్యూ అంశాల పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూ సమస్యలు, సర్వే, మ్యుటేషన్, 22ఏ, ఇనాం పట్టాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు తదితర అంశాల్లో నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి, పీజీఆర్ఎస్ దరఖాస్తులు పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## షబానా ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్ర





బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 7: భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, దీనితోపాటు నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత్ సంకల్ప సభ సేవా జ్యోతి యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం రాత్రి కూటమి నాయకుల ఆధ్వర్యంలో నంద్యాల టర్నింగ్ పాయింట్ నుండి గౌడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జ్యోతి వెలిగించి కొవ్వొత్తులతో నరేంద్ర మోడీ కి సంఘీభావం ప్రకటించారు. 25 సంవత్సరాల మోదీ పాలనలో అన్ని సామాజిక వర్గాల వారికి, సమన్యాయం జరుగుతూ ఉందని షబానా పేర్కొన్నారు. మోదీ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీస్తూ ఉందని అన్నారు. రాబోవు రోజులలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని, కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహానందీశ్వర దేవస్థానం ట్రస్ట్ సభ్యులు చిత్తా నాగేశ్వరరావు, ఆత్మకూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పద్మావతి, బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు నూర్ మహమ్మద్, కిషన్ మోర్చా మాజీ జిల్లా కార్యదర్శి బొమ్మ ధనంజయ రెడ్డి, ఎస్ఐఆర్ మండల అధ్యక్షుడు ఉప్పర శేఖర్, అన్వర్ తో తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్బీసీ టిడ్కో గృహాలను పరిశీలించిన టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ఎస్ఆర్బీసీ, అయ్యలూరు మెట్ట లో ఉన్న టిడ్కో గృహాలను టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో కలిసి జనసేన నాయకులు పరిశీలించారు. గృహాల నిర్మాణ పరిస్థితి, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను పరిశీలించారు. గృహాల వద్ద ఉన్న సమస్యలను లబ్ధిదారులు, స్థానికుల నుంచి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు వివరాలను అందించారు. టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా టిడ్కో గృహాల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ సముదాయాల్లో అవసరమైన మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. టిడ్కో గృహాల పరిస్థితిపై సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చోట అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిడతల సుధాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, సందీప్, సురేష్ చౌదరి, రాజమడుగు చందు, సుందర్, రాంబాబు, వీర మహిళ సంఘ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రులకు ఏర్పాట్లు.

**అక్టోబర్ 11 నుంచి 20 వరకు వైభవంగా ఉత్సవాలు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. శ్రీ భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో సంజీవ్ నగర్



రామాలయంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాశీ విశ్వేశ్వర స్వామి, కాశీ విశాలాక్షి అమ్మవారు, సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, అలంకార పూజలు, వస్త్ర సేవలు, ప్రసాద సేవలు, చండీ హోమాలు నిర్వహించనున్నారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఉత్సవాల పూజా కైంకర్యాల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

## గ్రామానికి దాహం తీర్చిన కూటమి నేతలు .

**గ్రామానికి సమృద్ధిగా నీళ్లు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు .**

పల్లె వెలుగు నెల్లూరు జిల్లా ఆర్ ఎస్ పురం. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ



49 కొత్తపల్లి మిట్ట దళిత వాడ లోని త్రాగునీరు సమస్య ను కూటమి నేతలు రాష్ట్ర ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ సమస్యను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు . బుధవారం కూటమి నేతల కృషితో మోటారు, పైపులు అమర్చారు.కొత్తపల్లి గ్రామానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. త్రాగునీరు మోటారు ఆన్ చేయడంతో నీళ్లు పుష్కలంగా వచ్చాయి. దీంతో కూటమి నేతలు సేవలు మరువలేనివని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు గీత, బాలరాజు వెల్ఫేర్ అసిస్టెంట్ బుజ్జి బాబ టిడిపి నాయకులు జీవన్ కుమార్, సూరి రెడ్డి యోగేశ్వర్ నాయుడు సాంబశివ యువరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

# ఆన్లైన్ బెట్టింగులకు యువకుడు బలి



బనగానపల్లె , అక్టోబర్ 7, పల్లెవెలుగు ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనానికి అలవాటు పడి యువకుడు 3 లక్షల అప్పు చేసి తీర్చలేక బలం మరణానికి పాల్పడిన సంఘటన బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యుల వివరాల మేరకు మండలంలోని నందివర్గం గ్రామానికి చెందిన మనోహర్ (24 ) కిరాణా షాపులో గుమస్తగా పనిచేస్తూ ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ వ్యసనానికి అలవాటు రూ 10 లక్షలకు మేరకు అప్పులు చేశారు. షాపులో పనిచేస్తూ తల్లిదండ్రుల సహకారంతో 7 లక్షల మేరకు అప్పులు తీర్చారు. మరో 3 లక్షలు అప్పులు తీర్చలేక గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్ఐ భూపాలుడు తెలిపారు . నందివర్గం గ్రామానికి చెందిన మనోహర్ ఆన్ లైన్ బెట్టింగ్ కు అలవాటు పడి 10 లక్షలు అప్పులు చేశారు .3లక్షలు అప్పులు తీర్చకపోవడంతో అప్పులల్లో నుండి ఒత్తిడి రావడం తో అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై కత్తిపీటతో గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ నెల 1వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయం చూసి కత్తిపీటతో గొంతు కోసుకొని ఆపస్మరక స్థితికి చేరుకున్న మనోహర్ ను గమనించిన కుటుంబ సభ్యులు బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మనోహర్ బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## బూజనూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి. మృతదేహంతో ఆందోళన నిర్వహించిన గ్రామస్తులు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోగల బూజునూరు గ్రామంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంబంధించినది ఈ సంఘటనలో బూజనూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు పద్మావతి విరి కుమారుడు గౌతమ్ (23) సంవత్సరాలు గ్రామంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన ప్రమాదము చూసుకోవడం చేసుకునేది ఈ ప్రమాదంలో గౌతమ్ ఆనే యువకుడు తీవ్ర గాయాలు కావడంతో గడివేముల సర్వజన ఆస్పత్రికి తరలించగా అక్కడ నుండి



మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడినుండి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక



మరణించడం జరిగింది గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. గ్రామంలో లారీలు రాకపోకలకు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగినదని గ్రామస్తులు కుటుంబ సభ్యులు మృతదేహంతో బిలకలగూడూరు చౌరస్తా వద్ద గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు మా గ్రామంలోనికి భారీ వాహనాలు రావడం వలన తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ఎన్నిసార్లు అధికారులకు నాయకులకు విరమించుకున్న ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి మరియు పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఆందోళన చేస్తున్న వారిని నిర్మింపజేయాలని సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులు కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. సాయంత్రం నుండి రాత్రి 9గంటల పైబడిన ఆందోళన విరమింప చేయలేదు అటుగా వెళు తున్న వాహనాలు రాకపోకలకు అంతరం ఏర్పడినది. కుటుంబంలో చేతికొచ్చిన కుమారుడు మరణించడంతో కుటుంబ సభ్యులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. వెంటనే పోలీసుల ప్రమతమయి లారీని డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆందోళనకారులు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని పోలీసులకు విన్నవించుకున్నారు.

# మాజీ ఐఏఎస్ అధికారి, ప్రజా సేవకుడు ఎస్. ఆర్. శంకరన్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

పల్లె వెలుగు నెల్లూరు జిల్లా వెదురుకుప్పం. మాజీ



ఐఏఎస్ అధికారి, పీపుల్స్ కలెక్టర్ గా పేరు ప్రఖ్యాతిగాంచిన ఎస్. ఆర్. శంకరన్ గారి 16వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 7న వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్. పురుషోత్తం మాట్లాడుతూ, ఎస్. ఆర్. శంకరన్ గొప్ప పరిపాలనాదక్షులు, మానవతావాది , ప్రజా కలెక్టర్ మరియు అణగారిన వర్గాల ఆశాజ్యోతి , నిరాడంబరుడు నిస్వార్థపరుడు అని పేర్కొన్నారు. పేదలు, దళితులు, గిరిజనులు మరియు అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ప్రజా సేవకులని అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, సామాజిక న్యాయం, సమానత్వం మరియు మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తూ ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేయాలని, అదే శ్రీ ఎస్. ఆర్. శంకరన్ ప్రజాసేవా స్ఫూర్తికి నిజమైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ అవార్డు సాధించిన పాతగుంట గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి దివ్యవాణి ని ఘనంగా సన్మానించారు. గ్రామ పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణలో విశేష కృషి చేసి అవార్డు సాధించినందుకు ఆమెను అధికారులు అభినందించారు. వెదురుకుప్పం మండలంలోని కొమరగుంట ,నల్లవెంగనపల్లి, అగ్గి చేనుపల్లి గ్రామపంచాయతీలు వర్మీ ఉత్పత్తిలో రాష్ట్రంలోని టాప్ 500 గ్రామపంచాయతీలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను ఆ పంచాయతీ కార్యదర్శులు అయిన వరలక్ష్మి, లక్ష్మీనరసింహ, నాగభూషణంలను ఎంపీడీవో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్. పురుషోత్తం , ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. మాధవి, పరిపాలన అధికారి శ్రీ జగదీశ్వర్ , సీనియర్ సహాయకురాలు శైలజ ,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, డిజిటల్ సహాయకులు, సంక్షేమ సహాయకులు, మండల పరిషత్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

**నంద్యాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుష్మిత ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. రాబోయే మున్సిపల్






ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుష్మిత ఐపీఎస్ ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి నంద్యాల మున్సిపల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను నంద్యాల ఏఎస్పీ సుష్మిత క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.

నంద్యాల మున్సిపల్ కమిషనర్తో పాటు పట్టణంలోని 1 టౌన్, 2 టౌన్, 3 టౌన్ మరియు తాలూకా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను అధికారులతోపాటు పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఓటర్ల రాకపోకలకు సంబంధించిన పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించాలని పోలీసు అధికారులకు ఏఎస్పీ సూచించినట్లు సమాచారం. అలాగే సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అవసరమైన అదనపు భద్రతా చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఏఎస్పీ సుష్మిత సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనలో ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

**● పల్లె పండుగ కింద గ్రామాల్లో అభివృద్ధి పనులు ● మరో 14 ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు ● పజా అవసరాల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలి ● జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబరు 7 పల్లె వెలుగు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల నుంచి అందిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామంలో ముస్లిం, ఎస్సీ స్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో చిన్న ఏరుపై రూ.60 లక్షలతో నిర్మించిన కల్వర్టును, కోటకందుకూరు గ్రామంలో రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజతో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు.లి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జంబులదిన్నె గ్రామంలోని ముస్లిం, ఎస్సీ స్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో చిన్న ఏరు దాటేందుకు సౌకర్యం లేక మృతదేహాలను నీటిలో నుంచి తీసుకెళ్లాల్సి వస్తున్న పరిస్థితికి సంబంధించిన ఫొటోను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి రూ.60 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం ఆ నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఇదే తరహా సమస్యలు ఉన్న మరో 14 ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు కేటాయించామని, పనులను వేగవంతంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.లి

జంబులదిన్నె గ్రామంలో పల్లె పండుగ 1.0, 2.0 కింద ఇప్పటికే రూ.70 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టగా, పల్లె పండుగ 3.0 కింద మరో రూ.20 లక్షల పనులకు నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన తాగునీరు, రహదారులు, పాఠశాలల ప్రహరీ గోడలు తదితర సామూహిక అవసరాలకు సంబంధించిన వినతులను కూడా ప్రాధాన్యతతో పరిశీలించి, అవసరమైన నిధులు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థులు తమ ప్రాంతానికి అవసరమైన ఇతర అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటికి అంచనాలు రూపొందించి నిబంధనల మేరకు దశలవారీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

కోటకందుకూరు గ్రామంలో సీసీ రోడ్డు



నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పల్లె పండుగ 1.0, 2.0 కింద కోటకందుకూరు గ్రామానికి ఇప్పటికే రూ.50 లక్షలు మంజూరు చేయగా, పల్లె పండుగ 3.0 కింద సీసీ రోడ్డు నిర్మాణానికి తాజాగా రూ.40 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సూచించిన మేరకు గ్రామంలో అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అంచనాలు సిద్ధం చేయాలని, తదనుగుణంగా నిధుల మంజూరుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మించిన మౌలిక వసతులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు






సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

లిఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, జంబులదిన్నె గ్రామంలో పల్లె పండుగ 1, 2, 3 విడతల కింద దాదాపు రూ.95 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మృతదేహాన్ని నీటిలో నుంచి తీసుకెళ్లాల్సిన పరిస్థితికి సంబంధించిన ఫొటోను చూసిన వెంటనే స్పందించి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జంబులదిన్నె గ్రామంతో పాటు ఎస్సీ కాలనీ సహా ఇలాంటి సమస్యలు ఉన్న మొత్తం 14 ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే కందుకూరు రహదారి అధ్వానంగా ఉన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిరంతరం ఫాలోఅప్ చేసి, అవసరమైన నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.